
2లో

## ప్రతిరోజూ పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉంటా.. ఎమ్మెల్యే దామచర్ల


# RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

జూన్ : 19 బుధవారం సంపుటి : 28 సంచిక : 147


# కార్యకర్తలను కాపాడు కోవడానికి ఎలాంటి పోరాటాని కైనా సిద్ధమే



- టీడీపీ నేతల దాడులను ఖండిస్తున్నా
- విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కేపీ

అగ్ని న్యూస్,గిద్దలూరు: కార్యకర్తలను కాపాడు కోవడానికి ఎలాంటి పోరాటానికైనా సిద్ధమేనని గిద్దలూరు వైసీపీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి తెలిపారు.మంగళవారం గిద్దలూరు పట్టణంలోని వారి నివాసం నందు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ ముందుగా గిద్దలూరు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యేగా గెలిచిన ముత్తుముల అశోక్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా, గిద్దలూరు నియోజకవర్గంలోనూ టీడీపీ నేతలు చేస్తున్న దాడులను ఖండిస్తు, దాడులకు నిరసన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఏ కార్యకర్తకు అన్యాయం జరిగినా సహించేది లేదని వైసీపీకి సహకరించిన ప్రజలపై కూడా దాడులు చేస్తు టీడీపీ నేతలు,కార్యకర్తలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం సరికాదన్నారు.ఎన్నికల్లో గెలుపు ఓటములు సర్వసాధారణమని దాడులు చేయడం మంచి పరిణామం కాదని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో వైసీపీ ముఖ్య నాయకులు కడప వంశీధర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజీనామా చేయని వాలంటీర్లని కొనసాగిస్తాం



- సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా

అగ్ని న్యూస్, ఒంగోలు: రాజీనామా చేయకుండా పనిలో ఉన్న వాలంటీర్లను కొనసాగిస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలాబాలవీరాంజనేయ స్వామి స్పష్టం చేశారు. చాలామంది వాలంటీర్లు తమతో వైసీపీ నేతలు బలవంతంగా రాజీనామాలు చేయించారని చెబుతున్నారు. నాకు ఒకటే ఫోన్లు,వాట్సాప్లో మెసేజ్లు వస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న వాళ్లనే కొనసాగిస్తాం. జూలై 1న వాలంటీర్లతో ఇంటి వద్దే పెన్షన్లు పంపిణీ చేస్తాం' అని మంత్రి స్పష్టం చేశారు.

# వైసీపీ కోర్టులకు ప్రవేశం లేదు...!





- టీడీపీ వారు వైసీపీ వాళ్ళను తీసుకొస్తే ఊరుకునేది లేదు
- నియోజకవర్గాన్ని కలసికట్టుగా అభివృద్ధి చేసుకుందాం
- టీడీపీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు

అగ్ని న్యూస్, పెద్ద దోర్నాల: కష్టపడి పని చేసిన కార్యకర్తలకు అండగా ఉంటామని యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు తెలిపారు. దోర్నాల పట్టణంలోని లహరి ఫంక్షన్ హాల్ లో టిడిపి కూటమి శ్రేణులతో ఎరిక్షన్ బాబు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో మాట్లాడుతూ ఎవరెవరో కొత్తవాళ్లు ఇప్పుడు కనిపిస్తున్నారని, మా పాత కార్యకర్తలు నలిగిపోయి ఉన్నారని వాళ్లకు ఎవరైనా అడ్డు వస్తే సహించేది లేదని తేల్చి చెప్పారు.ప్రతి కార్యకర్త తలేత్తుకు బతికేలా చేస్తానని తెలిపారు. యర్రగొండపాలెం లోనే ఉంటానని హామీ ఇచ్చారు. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత వైసిపి కోవర్టులు మన కార్యకర్తలకు రెచ్చగొట్టే విధానం అవలంబిస్తారని దానికి ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి పనిచేస్తానని,నియోజక వర్గాన్ని కలసికట్టుగా అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దోర్నాల మండల టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## ప్రతిరోజు పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉంటా.. ఎమ్మెల్యే దామచర్ల

మొదటి పేజి తరువాయి



అగ్ని న్యూస్, ఒంగోలు: ప్రతి రోజూ కార్యకర్తల కోసం, సామాన్య ప్రజల కోసం పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉంటా అని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ స్పష్టం చేశారు.ఉదయం నుండి ఒంగోలు ప్రజల సమస్యలు తెలుసుకుని వారికి అండగా నిలిచేందుకు దామచర్ల పార్టీ కార్యాలయం లో అందుబాటులో ఉండడంతో వందల సంఖ్యలో ప్రజలు తమ సమస్యలు చెప్పుకుంటున్నారు.ప్రజలు చెబుతున్న సమస్యలను వింటూ మీకు అండగా నేనున్నానంటూ భరోసా ఇస్తున్నారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలను ఆయా శాఖల అధికారులకు పంపి నిర్ణీత సమయంలో పూర్తిచేయాలని ఆదేశాలు ఇచ్చారు.మంగళవారం ఆశా వర్కర్స్, ఆర్ఎంపీలు, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యే దామచర్ల ను కలిసి తమ సమస్యలు విన్నవించుకున్నారు.

## అంగన్వాడీ కేంద్రాలలో బడి పిలుస్తోంది కార్యక్రమం



అగ్ని న్యూస్,తర్లుపాడు:మార్కాపురం సిడిపిఓ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని అంగన్వాడీ బడులలో తర్లుపాడు సూపర్ వైజర్ కృష్ణవేణి పర్యవేక్షణలో తర్లుపాడు శివాలయం, నాయుడుపల్లి కాలనీలో గల అంగన్వాడీ బడులలో అంగన్వాడీ బడి పిలుస్తోంది అనే కార్యక్రమం అంగన్వాడీ టీచర్ గాలి శివమ్మ, శ్రీధర పద్మావతిలు నిర్వహించారు. తల్లులకు, గర్భవతులకు, ఒకటి నుండి 4 సంవత్సరాల చిన్నారులకు అంగన్వాడీ బడివల్ల ప్రయోజనాలు, పోషకాహర వల్ల వచ్చే ప్రయోజనాలు తెలియ జేసారు.ఈ కార్యక్రమం లో అంగన్వాడీ ఆయా పెరమ్మ, సావిత్రి, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

పంతులు
మెస్
ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర,
మార్కాపురం

# పేదలకు మనవంతు సహాయం అందిద్దాం

## యస్ యస్ ఆర్ ట్రస్ట్ ఆద్వర్యంలో నిత్యవసరాల పంపిణీ



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: సమాజంలో మనతో పాటు జీవనం సాగిస్తూ,అనుకోని పరిస్థితుల కారణంగా, ఆర్ధికభారం కారణంగా కుటుంబ పోషణ కష్టసాధ్యంగా జీవిస్తున్న వారికి మన వంతుగా సహాయం అందించి ఆదుకోవాలనియస్ యస్ ఆర్ ట్రస్ట్ అధ్యక్షులు కంచి బాలసుబ్రమణ్యం అన్నారు.ప్రతి నెల తమ సంస్ద ఆద్వర్యంలో అనాధలకు,అభాగ్యులకు సహాయం అందిస్తున్నా తరుణంలో, మంగళవారం ఓ చెంచు గిరిజన మహిళకు నిత్యవసరాలను పంపిణిచేయడం జరిగింది. అయిదు మంది సంతానం కలిగి వితంతువుగా మారిన గిరిజన మహిళకు తమ వంతుగా దాతృత్వం చాటుకోవడం సంతోష మన్నారుయువకులు కూడా సామాజిక సేవ కార్యక్రమంలో పాలు పంచుకోవాలని, యువతరం తలచుకుంటే పేదరిక నిర్మూళన సాధ్యమన్నారు. జన్మధిన వేడుకలంటు పాశ్చాత్య పోకడల మోజులో దుబారా ఖర్చులను తగ్గించుకుని, అభాగ్యులను ఆదుకునే ప్రయత్నం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మనం రూరల్ డెవలప్ మెంట్ సొసైటి చైర్మన్ సయ్యద్ షాబీర్ హుసేన్ ,ఆంధ్రప్రభ సీనియర్ పాత్రికేయులు చేకూరి చంద్రశేఖర్ ,అంగన్ వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీలు అన్ని రంగాలలో రాణించాలి - బీజేపీ నేత పీవీ




అగ్ని న్యూస్,మార్కాపురం: బీసిలు అన్ని రంగాల్లో రాణించాలని భారతీయ జనతా పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి పీవీ కృష్ణారావు ఆకాంక్షించారు. మంగళవారం భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా మార్కాపురం మండల సమావేశం స్థానిక బిజెపి అసెంబ్లీ నియోజకవర్గ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పివి కృష్ణారావు మాట్లాడుతూ దేశంలో 52 శాతం ఉన్న బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా ఎదిగినప్పుడే సమ న్యాయం జరుగుతుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సహకారాలు అందిపుచ్చుకొని బీసీ ఎదిగేందుకు పాటుపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజా శ్రీకాంత్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు ఓర్చు వాసు, లక్ష్మిరెడ్డి, ఏవి సుబ్బారావు, బిజెపి మండల కార్యదర్శి నాగార్జున, సురేషు, నాగరాజు నాయుడు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్ కు వై ప్లస్ సెక్యూరిటీ




అగ్ని న్యూస్,అమరావతి: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ప్రభుత్వం భద్రత పెంచింది. ఆయనకు వై ప్లస్ సెక్యూరిటీతో పాటు ఎస్కార్ట్, బుల్లెట్ ప్రూఫ్ కారును కేటాయించింది. కాగా మంగళవారం ఆయన సచివాలయం వెళ్లి తన ఛాంబర్‌ను పరిశీలించారు.బుధవారం ఆయన డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరిస్తారు.

## నైపుణ్యాలను వెలికి తీయటానికి ప్రోత్సాహకాలు ఎంతైనా అవసరం ప్రధానోపాధ్యాయురాలు అమూల్య



అగ్ని న్యూస్,కంభం: విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీయటానికి ప్రోత్సాహకాల అవసరం ఎంతైనా ఉంది అని పట్టణంలోని స్థానిక బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అమూల్య అన్నారు. పాఠశాలలోని పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అయేషా ప్రథమ బహుమతిగా పదివేల రూపాయల నగదును, ద్వితీయ బహుమతిగా 5 వేలు రూపాయలను, తృతీయ బహుమతిగా అఖిల 5 వేలు రూపాయల నగదును బెంగళూరుకు చెందిన ఆపిల్ సంస్థ డిజైన్ ఇంజనీర్ శివకృష్ణ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో ప్రతి సంవత్సరం ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో ఉత్తీర్ణులైన వారికి నగదు బహుమతి అందజేస్తానని ప్రకటించారు. గతంలో పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఫుడ్ ఇన్స్పెక్టర్ విజయ ప్రతాప్ రెడ్డి వారు విద్యార్థుల లోని క్రమశిక్షణను, పాఠశాల యొక్క అభివృద్ధిని ప్రశంసిస్తూ పాఠశాలలో పదవ తరగతిలో ప్రథమ స్థానంలో ఉత్తీర్ణులైన వారికి ఇవ్వమని ఆయన ఇచ్చిన 2 వేల రూపాయలను అయేషాకు ప్రధానోపాధ్యాయులు 2 వేలు నగదును అందజేశారు. ప్రధానోపాధ్యాయులు పాఠశాలకు కొన్ని మౌలిక వసతుల కల్పన అవసరమని అన్నారు. దాతలు స్పందించాలని కోరారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నతంగా ఎదగాలని, ఉన్న స్థాయి నుండి అత్యున్నత స్థాయికి చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బంది శివకృష్ణకి అభినందనలు తెలిపారు.

## ముగిసిన బాలా తిరుమల నాథ స్వామి ద్వితీయ వార్షికోత్సవం




అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల: మండలంలోని యడవల్లి గ్రామంలో స్వయంభూగా వెలిసిన బాలా తిరుమల నాథ స్వామి ద్వితీయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయము గణపతి పూజ, మండపం ఆరాధన, పంచామృత భిషేకం, లక్ష్మినారాయణ హెూమం, శ్రీ దేవీ భూదేవి సహిత శ్రీనివాస కల్యాణం తదితర పూజ కార్యక్రమములు మైలటూరి రవిశంకర్ శర్మ బృందం నిర్వహించినారు. ఆ తదుపరి యడవల్లి తదితర గ్రామము నుండి వచ్చిన సుమారు 1000 మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు. దేవాలయం నందు స్వామి ఉత్సవ విగ్రహాలు ఊరేగింపు చేశారు. దేవాలయ ట్రస్టు కార్యదర్శి గోపాలుని హరి హర రావు, అధ్యక్షులు బోయనపల్లి మల్లికార్జున రావు, వైస్ ప్రెసిడెంట్ వలిచెర్ల మోహన రావు, సభ్యులు గోపా లుని నరసింహా రావు, గోపా లునీ ప్రసాద్,వర్కింగ్ కమిటీ సభ్యులు. వెలిదండ్ల శ్రీనివాస రావు, కొండ రామయ్య, బద్రీ శ్రీరాములు,పాపయ్య, యడవల్లి సర్పంచ్ మల్లికార్జున రెడ్డి ,ప్రకాశం జిల్లా సత్య సాయి అధ్యక్షులు తంగిరాల రామి రెడ్డి గ్రామ పెద్దలు హాజరై కార్యక్రమము జయప్రదం చేశారు.

## కాలేయ మార్పిడి బాధితురాలికి అమ్మ ఫౌండేషన్ 10 వేల సహాయం




అగ్ని న్యూస్,కొమరోలు: మండలంలోని తాటిచెర్ల గ్రామానికి చెందిన పల్లాల భాస్కర్ రావు కుమార్తె పల్లాల జెన్నిఫర్,లివర్ సిర్రోసిస్ వ్యాధితో పోరాడుతూ ఏషియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంట్రాలజీ,హైదరాబాద్ లో వైద్యులు పరీక్షలు జరిపి ప్రాణ రక్షణకు కాలేయ మార్పిడి ఒక్కటే మార్గమని డాక్టర్స్ తేల్చి చెప్పడంతో పాటు కాలేయ మార్పిడికి సుమారు 25 నుంచి 30 లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందనీ స్పష్టం చేశారు.ఈ సర్జరీ కొరకు దాతలు ముందుకు వచ్చి సహాయ, సహకారాలు అందించాలని బాధితురాలి తండ్రి విజ్ఞప్తి చేస్తూ ప్రకటనలో పేర్కొన్నారు.దీనికి స్పందించిన టిడిపి కొమరోలు మండల శాఖ అధ్యక్షులు బోనేని వేంకటేశ్వర్లు యాదవ్ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వెంటనే 10,000 రూపాయలు విరాళాన్ని ప్రకటించి బాధితురాలి తల్లి,తండ్రులకు 10 వేల రూపాయల నగదును పంపిణీ చేశారు. పంపిణీ కార్యక్రమంలో పాల్వాద్రీ వేంకటేశ్వర్లు,బొమ్మని శ్రీను, మేకల నరసింహా, కొండమ్మ, జీవనమ్మ, వెంకటమ్మ, బాల వేంకట రెడ్డి, రత్న బాబు తదితరులు పాల్గొన్నారు.మరి కొంత మంది దాతలు ముందుకు వచ్చి సహాయ,సహకారాలు అందించి బాధితురాలి ప్రాణాలు కాపాడాలని బోనేని విజ్ఞప్తి చేశారు.10 వేల రూపాయలు సహాయం చేసిన అమ్మ ఫౌండే షన్ కు సంస్థ అధ్యక్షులుబోనేని వేంకటేశ్వర్లు కు బాధితురాలి తల్లి తండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళా అభ్యున్నతికి పాటుపడుతున్న మాగుంట చారిటబుల్ ట్రస్ట్



అగ్ని న్యూస్,కొమరోలు: మహిళలు స్వయంగా కుటుంబ జీవనోపాధి పొందుటకు మాగుంట చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని గోపానిపల్లి లో మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసి వారికి శిక్షణ ఇచ్చి ఉచితంగా 16 మందికి కుట్టు మిషన్లు అందజేశారు.ఈ సందర్భంగా శిక్షణ పొంది మిషన్లు స్వీకరించిన మహిళలు మాగంట కుటుంబానికి కృత్ఞతలు తెలియచేశారు.ఈ కార్యక్రమం లో వీరంరెడ్డి లక్ష్మి రాజా దేవి, కోఆర్డినేటర్ గుర్రం కృష్ణ బాబు,ట్రైనర్ అంజలి పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

RK అగ్ని న్యూస్ The Power Of Truth

19 బుధవారం , జూన్ 2024



# పార్థసారథి, సత్యకుమార్, పల్లా శ్రీనివాస్ నియామకం పట్ల హర్షం

అగ్ని న్యూస్,పెద్దారవీడు: రాష్ట్ర మంత్రులుగా కొలుసు పార్థసారథి, సత్య కుమార్, రాష్ట్ర టిడిపి అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాస్ లకు పదవి రావడం పట్ల టీడీపీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు ఈశ్వర్ కుమార్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. పదవులు పొందిన కొలుసు,సత్యకుమార్,శ్రీనివాస్ లకు పత్రికాముఖంగా శుభాకాంక్షలు తెలిపారు.వీరిని మంత్రులు,పార్టీ అధ్యక్షుడిగా నియమించిన టిడిపి జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.మంత్రులు పార్థ సారథి,సత్య కుమార్,టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రాష్ట్ర అభివృద్ధి,పార్టీ అభివృద్ధి చెందుతుందన్న ఆశాభావాన్ని రాగాల ఈశ్వర్ కుమార్ వ్యక్తం చేశారు.

# పార్టీ వీడనున్న మాజీ మంత్రి విడుదల రజని ?



అగ్ని న్యూస్,అమరావతి: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మాజీ మంత్రి విడుదల రజని భారీ షాక్ ఇవ్వనున్నారా? ఆమె పార్టీ మారబోతున్నట్లు సోషల్ మీడియాలో కథనాలు వస్తుండడం ఇందుకు కారణం. గత ఎన్నికల్లో దాదాపు 50 వేల ఓట్ల భారీ తేడాతో ఓటమి పాలైన విడుదల రజని ఇక వైసిపిలో ఉండడం కన్నా వేరే పార్టీ చేరడం మేలనే నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ఈ క్రమంలోనే వేరే పార్టీకి సంబంధించిన జాతీయ నాయకులతో టచ్ లో ఉన్నట్లు కథనాలు వస్తున్నాయి. కాగా భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకులతో ఆమె సంప్రదింపులు జరుగుతున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.ఒకటి రెండు రోజుల్లో వైసీపీకి జలక్ ఇచ్చి బిజెపిలో చేరే అవకాశాలున్నట్లు ఆమె అనుచరులు కొందరు పేర్కొన్నట్లు సమాచారం. ఒక్క విడుదల రజనీనే కాదు చాలామంది మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు వైసీపీని వీడి బిజెపి లేదా జనసేనలోకి వచ్చే అవకాశం ఉందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. మరి వీరి వ్యూహాలు ముందు ముందు జరగబోయే పరిణామాలు ఎలా ఉంటాయో వేచి చూడాల్సిందే.

# బూతు లతో రెచ్చిపోతున్న అయ్యన్న



అగ్ని న్యూస్,అమరావతి: మున్సిపల్ అధికారులపై మరోసారి ఎమ్మెల్యే అయ్యన్న రెచ్చిపోయారు. చెప్పరాని భాషలో అధికారులపై బూతులు మాట్లాడిన వైనం సంచలనం సృష్టించింది.తమాషాలు చేస్తున్నారా అంటూ బెదిరింపులకు పాల్పడ్డారు.కళ్ళు మూసుకుపోయి ఏడుస్తున్నారా నా కొడుకులు అంటూ బూతులు మాట్లాడుతుంటే అధికారులు మౌనం వహించాల్సి వచ్చింది.ఇష్టం లేకపోతే దెం..యండి అంటూ అరుపులు,త్వరలో నేను స్పీకర్ అవుతున్నాను అని హెచ్చరించాడు. మిమ్మల్ని అసెంబ్లీలో గంటలు కొద్ది నిలబెడతాను అంటూ ఫైనల్ వార్నింగ్ ఇవ్వడం రాష్ట్రంలో సంచలనం సృష్టించింది.



# ఎర్రగొండపాలెంలో ఓడి గెలిచిన ఎరిక్షన్ బాబు...!

- ఒంటరిగా వచ్చాడు...
అందరి వాడిని అనిపించుకున్నాడు..!

అగ్ని న్యూస్ ఎర్రగొండపాలెం: నియోజకవర్గంలో టిడిపి ఓడినా గెలిచినట్టే, వచ్చేఅసెంబ్లీ ఎన్నికలకు బలమైన భూమికను ఏర్పాటుచేసుకోగలిగిందని అభిప్రాయాలు వస్తున్నాయి. 2019 లో ఎన్నికలతో పోలిస్తే.. ఈ సారి టిడిపి అనూహ్యంగా పుంజుకుంది. దీని వెనకాల టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పట్టుదల, కృషి , అంకిత భావం కలిగి ఉండడంతో మరో పులివెందుల గా చెప్పుకునే ఎర్రగొండపాలెం లో గెలుపు అంచుల దాకా టిడిపి పార్టీ నీ తీసుకు వెళ్ళాడంటే ఆయన కృషి అతీతంగా చెప్పవచ్చును.ఎర్రగొండపాలెం లో టిడిపి జెండా కట్టాలంటే సంకోచించే కార్యకర్త లు ఎరిక్షన్ బాబు టిడిపి ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రతి గ్రామంలో కార్యకర్తలకు మనోధైర్యం కల్పించి టిడిపి జెండాను రేపలపలాడిచ్చాడు.ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన మొదట్లో సొంత పార్టీలోని నాయకుల నుండి అనేక అవమానాలు, వెన్నుపోట్లు తగిలిన ఎక్కడ వెనకొడకయ్యకుండా తన పని తను చేసుకుంటూ పోయారు.ఎర్రగొండపాలెం అసెంబ్లీ సెగ్మెంట్లో వైసిపి తక్కువ మెజార్టీతో కైవసం చేసుకుంది. కానీ, గత సార్వత్రిక ఎన్నికల్లో నామమాత్రంగానే పోటీ ఇచ్చిన టిడిపి మాత్రం ఈసారి బలమైన పార్టీగా పోటీ ఇచ్చింది. పోరులో బలమైన ప్రత్యర్థిగా పరిణమించింది. స్వల్ప తేడాతోనే ఓడిపోయింది.2019 అసెంబ్లీ ఎన్నికల్లో ఎర్రగొండపాలెం స్థానంలో టిడిపి అభ్యర్థిగా బుదాల అజితారావు బరిలోకి దిగారు.అప్పుడు ఆమె 32 వేల పైచిలుకు ఓట్లు తేడాతో మాజీ మంత్రి సురేష్ చేతిలో పరాజయం పొందారు . కానీ,ఈ ఎన్నికలో టిడిపి బలమైన పార్టీగా ఎదిగింది. గత ఎన్నికల్లో గెలిచిన వైయస్సార్ పార్టీ కి ప్రత్యామ్నాయం టిడిపి నే అని నిరూపించుకుంది.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# ట్రైన్లో ప్రయాణికుల సమస్యలు వింటూ హెూం మినిస్టర్ జర్నీ



అగ్ని న్యూస్,అమరావతి: ఏపీ హెూం మంత్రి వంగలపూడి అనిత ఓ సాధారణ ప్రయాణికురాలిలా వందేభారత్ ట్రైన్లో ప్రయాణం చేశారు. విశాఖపట్నం నుంచి విజయవాడకు ఆమె రైల్లో ప్రయాణం చేశారు. రైలులోని ప్రయాణికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా వారి యోగక్షేమాలపై ఆరాతీశారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరలవుతున్నాయి.

# సచివాలయంలో సిఎం ను కలిసిన డిప్యూటీ సీఎం పవన్



అగ్ని న్యూస్,అమరావతి: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంగళవారం తొలిసారిగా సచివాలయం లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు సీఎం సాదరంగా ఆహ్వానం పలికారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక తొలిసారి సెక్రటేరియట్ లోని తన ఛాంబర్ కు వచ్చిన పవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రి ఆలింగనంచేసుకుని స్వాగతం పలికారు. పవన్ కళ్యాణ్ తో పాటు మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ సీఎంను కలిశారు.




# గంజాయి సమాచారం ఇస్తే రివార్డు



- హెూం మంత్రి అనిత

అగ్ని న్యూస్,అమరావతి: గంజాయి అమ్మకాలను తక్షణమే ఆపేయాలని, లేదంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెూం మంత్రి అనిత హెచ్చరించారు. గంజాయి అంతు తేలేచ్చేందుకు మంత్రిగా బాధ్యతలు తీసుకోక ముందే సమీక్ష చేశానన్నారు.విశాఖను గంజాయికి రాజధానిని చేశారని, 3 నెలల్లో అక్కడ గంజాయి లేకుండా చేస్తామని స్పష్టం చేశారు.వారం రోజుల్లో టోల్ ఫ్రీ నంబర్ ఇస్తామని, గంజాయి ఎక్కడ కనిపించినా సమాచారం ఇవ్వాలని కోరారు. ఇన్ఫర్మేషన్ నిజమైతే నగదు బహుమతి ఇస్తామన్నారు.

# ఏపీలో పట్టాదారు పాసు పుస్తకాల నిలిపివేత.!



అగ్ని న్యూస్,అమరావతి: రీ-సర్వే పూర్తయిన గ్రామాల్లో పంపిణీ కోసం గత సర్కారు ముద్రించిన పట్టాదారు పాసు పుస్తకాలను నిలిపివేయాలని ఎన్డీయే ప్రభుత్వం నిర్ణయించింది..సుమారు 20 లక్షల మంది రైతులకు పుస్తకాలు అందాల్సి ఉండగా ఎన్నికల వల్ల వేలాది మందికి అవి రాలేదు. మాజీ సీఎం జగన్ ఫోటో ఉన్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.మరోవైపు రీ-సర్వే కొనసాగింపు పై సందిగ్ధం నెలకొంది.



# టీటీడీ లో ప్రక్షాళన.!

## - శ్రీవారి దర్శనం జీవితాంతం గుర్తుండిపోయేలా ఏర్పాట్లు..!

అగ్ని న్యూస్,తిరుమల : ఇక నుంచి కొండపై వసతులు, దర్శనం అన్నీ కొత్తగా ఉండ బోతున్నాయా? అవకాశం ఉన్న చోట మార్పులు చేపట్టి, శ్రీవారి దర్శనం భక్తుడికి జీవితాంతం గుర్తుండిపోయేలా చేయాలని టీడీపీ భావిస్తోందా? కొత్త ఈవో శ్యామల రావు లక్ష్యం ఇదేనా? మొదటి రోజు నుంచే ప్రక్షాళన ప్రారంభమైందా? ఇంతకీ కొండపై రాబోయే మార్పులేంటి?అన్నదీ హాట్‌టాపిక్‌గా మారింది.తిరుమల నుంచే ప్రక్షాళన.పవిత్ర పుణ్యక్షేత్రంలో రాజకీయం కుదరదు.




## తిరుమలలో గోవింద నామస్మరణ నే మారుమోగాలి..

ఇవీ.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నాలుగోసారి బాధ్యతలు చేపట్టే ముందు తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతరం చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు. అందుకు తగ్గట్టుగానే చర్యలు చేపట్టిన ఏపీ ప్రభుత్వం..టీటీడీ ఈఓ బాధ్యతలను సీనియర్ ఐఏఎస్ అధికారి శ్యామలరావు కు అప్పగించింది. శ్యామలరావు సైతం వెంటనే రంగంలోకి దిగారు. ముందు తిరుమలలో వరాహ స్వామికి ప్రత్యేక పూజలు చేసి, ఆ తరువాత శ్రీవారిని దర్శించుకున్నారు.ఈఓ గా బాధ్యతలు తీసుకున్న శ్యామల రావు తన ముందున్న లక్ష్యాలు, సవాళ్లను వివరించారు. తిరుమల క్షేత్రం హిందువులకు ఎంతో పవిత్రమైనది, ఇలాంటి క్షేత్రానికి ఈఓ గా రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు స్పష్టం చేశారు. తిరుమల యాత్ర భక్తులకు జీవితాంతం గుర్తుండి పోయేలా చేస్తామన్న ఈఓ.. ప్రతీ విషయం పారదర్శకంగా, అకౌంటబిలిటీ ఉండేలా చూస్తావంటున్నారు.ఈఓ గా బాధ్యతలు తీసుకున్న మరుక్షణమే తిరుమలలో తనిఖీలు చేపట్టారు. సమూల మార్పులు లక్ష్యంగా రంగంలోకి దిగిన ఈఓ సర్వదర్శనం క్యూలైన్ల ను పరిశీలించారు. నందకం గెస్ట్ హౌస్ నుంచి శిలాతోరణం ద్వారా నారాయణగిరి షెడ్ల వరకు నడిచి వెళ్తూ భక్తులతో మాట్లాడారు. భక్తుల సౌకర్యాలపై ఆరా తీశారు. పారిశుధ్యం పట్ల అసహనం వ్యక్తం చేసిన ఈఓ ఇద్దరు శానిటరీ ఉద్యోగులకు మెమోలు జారీ చేశారు. తాగునీరు పరిశుభ్రంగా లేకపోవడంపైన అసంతృప్తి వ్యక్తం చేశారు.టీటీడీలో ప్రక్షాళన షురూ అంటున్న ప్రభుత్వం ముందు సమస్యలు, సవాళ్లు ఏంటన్న దానిపై దృష్టి పెట్టింది. గత ప్రభుత్వ హయంలో అమలైన విధానాలను కొనసాగించాలా వద్దా అన్నదానిపై ఫోకస్ పెట్టింది. వీఐపీ బ్రేక్ దర్శనం విషయంలో పాత విధానం అమలుకే మొగ్గు చూపే అవకాశం ఉంది. ప్రస్తుతం ఉద సర్వదర్శనం చేసుకునే సామాన్య భక్తులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్న విమర్శలకు చెక్ పెట్టాలని భావిస్తోంది. దీంతో పాత విధానం మేలని శ్రీవారి నైవేద్య సమయంలోపే విఐపి బ్రేక్‌దర్శనాలను ముగించాలని టీటీడీ భావిస్తోంది.మరో వైపు సామాన్య భక్తులు వసతి గదులు పొందేలా చర్యలు చేపట్టాలని ప్రయత్నిస్తోంది. అందుబాటులో ఉన్న 7800 అతిథి గృహాలతో పాటు పిలిగ్రీం ఎమ్యూనిటీ సెంటర్లను అందుబాటులో తీసుకురావాలని ఆలోచిస్తోంది. నడక మార్గంలో దివ్య దర్శనం టోకెన్లు అందుబాటులోకి తీసుకురావాలన్న ఆలోచనలో ఉన్న టీటీడీ సామాన్య భక్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని భావిస్తోంది. అన్న ప్రసాదం,లడ్డూల నాణ్యత, తిరుమలలో పచ్చదనం, పారిశుద్ధ్యం వంటి అంశాలను టాప్ ప్రియారిటీ గా ఉంటుంది..



## గత ప్రభుత్వ పథకాలకు పేర్లు మార్చిన చంద్రబాబు సర్కారు



అగ్ని న్యూస్, అమరావతి: ఏపీలో అధికారంలోకి వచ్చిన టీడీపీ కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వ పథకాలైన జగనన్న, వైఎస్సార్ పేరుతో ఉన్న పలు పథకాలకు పేరు మార్పు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఏపీలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వ హయాంలోని వివిధ పథకాల పేర్లపై దృష్టి సారించింది.జగనన్న విద్యా దీవెన జగనన్న వసతి దీవెన పథకాలను ఇకపై పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ గాను, జగనన్న విదేశీ విద్యా దీవెన పథకానికి అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి గా పేరు మార్చారు. వైఎస్సార్ కల్యాణమస్తు పథకానికి చంద్రన్న పెళ్లి కానుక గా, వైఎస్సార్ విద్యోన్నతి పథకానికి ఎన్టీఆర్ విద్యోన్నతి అని పేరు పెట్టారు.జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం పథకం పేరును కూడా మార్చారు. ఈ పథకానికి సివిల్ సర్వీసెస్ పరీక్షల ప్రోత్సాహకం గా నామకరణం చేశారు.సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి ఆదేశాల మేరకు అధికారులు ఈ ఉత్తర్వులు జారీ చేశారు.

## మంత్రి డోలతో కలెక్టర్ భేటీ



అగ్ని న్యూస్, ఒంగోలు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ, దివ్యాంగులు, వృద్దుల సంక్షేమం, సచివాలయాల శాఖ మంత్రివర్యులు డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ని మంగళవారం సాయంత్రం టంగుటూరు మండలం, తూర్పునాయుడుపాలెం గ్రామంలోని మంత్రి నివాసంలో జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా జిల్లాకు సంబంధించిన పలు అంశాలను ఇరువురు చర్చించారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)